# Cop stops CP from carrying cell

DC CORRESPONDENT
HYDERABAD, APRIL 6

A constable, K. Kalpana, stopped Rachakonda police commissioner D.S. Chauhan from carrying his cellphone at a Class 10 examination centre, on Thursday.

L.B. Nagar constable Kalpana, posted at the gate of the centre, the L.B. Nagar Government School, noticed that Chauhan had his phone with him when he was going to inspect the centre. She gave her own phone to a colleague, entered the centre and asked Chauhan not to carry the phone inside.

Later the commissioner rewarded Kalpana for performing her duty.

During the inspection Chauhan appreciated the work of women police personnel posted at the exam centres.

L.B. Nagar Deputy Commissioner of Police (DCP) Sai Sri, assistant commissioner police Sridhar Reddy appreciated Kalpana.



L.B. Nagar constable K. Kalpana is awarded ₹500 as a mark of appreciation after she asked Rachakonda police commissioner D.S. Chauhan not to enter an SSC exam centre with his phone, in Hyderabad on Thursday.

# సీపీ సార్.. ఫోన్‌కు అనుమతి లేదు

## పరీక్షా కేంద్రం వద్ద అడ్డుకున్న మహిళా కానిస్టేబుల్

- ప్రత్యేకంగా అభినందించిన సీపీ
- రూ.500 క్యాష్ రివార్డు అందజేత

నవతెలంగాణ- సిటీబ్యూరో



పదో తరగతి ప్రశ్నపత్రాలు వాట్సాప్‌లో వైరల్ అవడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టింది. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడాన్ని అధికారులు పూర్తిగా నిషేధించారు. ఈ క్రమంలో గురువారం పదో తరగతి పరీక్ష జరుగుతున్న కేంద్రాలను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ స్వయంగా పరిశీలించారు. ఎల్బీనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దకు వచ్చిన సీపీకి అక్కడున్న అధికారులు సెల్యూట్ చేశారు. ఆ తర్వాత పరీక్షా కేంద్రంలోకి వెళుతున్న సీపీని అక్కడే విధుల్లో ఉన్న ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ మహిళా కానిస్టేబుల్ కల్పన ఆపారు. సీపీ సర్.. ప్లీజ్ పరీక్షా కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదు' అని గుర్తు చేశారు. దాంతో అక్కడున్న మిగతా పోలీసులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. కానీ సీపీ డీఎస్ చౌహాన్ తన వద్ద ఉన్న ఫోన్‌ను కానిస్టేబుల్‌కు అప్పగించి లోపలికి వెళ్లిపోయారు. సీపీ తిరిగి బయటకు వచ్చాక కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. క్యాష్ రివార్డు రూ.500 ఆమెకు అందజేశారు. తన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించిన కానిస్టేబుల్ కల్పనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తనిఖీల్లో సీపీ వెంట ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, ఏసీపీ శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర అధికారులున్నారు.

# మొబైల్‌తో ఎగ్జామ్ సెంటర్ లోకి సీపీ..
# అనుమతించని మహిళా కానిస్టేబుల్

- **డిపాజిట్ చేసిన సీపీ చౌహాన్**
- **అభినందించి రివార్డు అందజేత**



మొబైల్ అప్పగిస్తున్న సీపీ చౌహాన్

**ఎల్ బీనగర్, వెలుగు:** రాష్ట్రంలో సంచలనంగా మారిన టెన్త్ ఎగ్జామ్స్ పేపర్ల లీకేజీ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నడుమ ఎగ్జామ్స్ ని ర్వహిస్తున్నారు. ఎగ్జామ్ సెంటర్ లోకి అనుమ తించేటప్పుడు స్టూడెంట్లను పూర్తిగా చెక్ చేసిన తర్వాతే లోపలికి పంపిస్తున్నారు. పిల్లల్ను పరిశీలించే పోలీస్ అధికారులు సైతం సెంటర్ లోకి వెళ్లే ముందు తమ ఫోన్లను బయటే డిపాజిట్ చేసి వెళ్లాలనే నిబంధనను పాటించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే బుధవారం ఎల్ బీనగర్ లోని లాల్ బహదూర్ ప్రభుత్వ హైస్కూల్ లో ఏర్పా టుచేసిన ఎగ్జామ్ సెంటర్ ను పరిశీలించేందుకు లోపలికి వెళ్లబోతున్న రాచకొండ సీపీ చౌహాన్ ను అక్కడే ఉన్న మహిళా కానిస్టేబుల్ కల్పన అడ్డుకున్నారు. సెల్ ఫోన్ ను లోపలికి తీసుకెళ్లేం దుకు అనుమతి లేదని చెప్పడంతో సీపీ చౌహాన్ మొబైల్ ను ఆమె వద్ద డిపాజిట్ చేసి వెళ్లారు. తన పై అధికారి అని తెలిసినా మొహమాటపడకుండా నిబంధనలు పాటించిన మహిళా కానిస్టేబుల్ కల్పనను సీపీ చౌహాన్ అభినందించారు. డ్యూటీపై ఆమెకున్న నిబద్ధతను మెచ్చుకున్నారు. పరీక్ష నిర్వహణను సమీక్షించిన సీపీ బయటికొచ్చిన తర్వాత కల్పన కు రివార్డు అందజేశారు.



ఎల్బీనగర్ మహిళా కానిస్టేబుల్ కల్పనను అభినందించి వెయ్యి రూపాయల నగదు రివార్డును అందజేస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

## సీపీ సార్.. సెల్‌ఫోన్‌తో పోనివ్వం!

మన్సూరాబాద్: అది హైదరాబాద్ ఎల్బీనగర్ బైరామల్‌గూడలోని జిల్లా పరిషత్ పాఠశాల. స్కూల్‌లో పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. గురువారం కూడా 9.30 గంటలకు పరీక్ష మొదలైంది. 9.40 గంటలకు రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ సిబ్బందితో అక్కడకు చేరుకొన్నారు. సెల్‌ఫోన్ చేతిలో పట్టుకొని హడావుడిగా స్కూల్ గేటు సమీపంలోకి రాగానే.. అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ఎల్బీనగర్ పీఎస్ మహిళా కానిస్టేబుల్ కల్పన.. 'సీపీ సార్.. పరీక్షకేంద్రంలోకి సెల్‌ఫోన్ నిషేధం. సెల్‌ఫోన్‌తో ఎవ్వరినీ అనుమతించడం లేదు సార్..' అని తెలిపారు. వెంటనే ఆయన తన సెల్‌ఫోన్‌ను ఆమెకు అప్పగించి పరీక్ష కేంద్రంలోకి వెళ్లి పరిశీలించారు. బయటకు వచ్చిన అనంతరం మహిళా కానిస్టేబుల్ కల్పనను సీపీ డీఎస్ చౌహాన్ అభినందించి రూ.1000 నగదు రివార్డును అందజేశారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ టి సాయిశ్రీ, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, సీఐ అంజిరెడ్డి పాల్గొన్నారు.

# రాచకొండలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ : పర్ఫెక్ట్ !!



[illegible]

# సార్.. సెల్‌ఫోన్ ప్లీజ్

- 10 వ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన రాచకొండ కమిషనర్
- సెల్‌ఫోన్‌తో కమిషనర్‌ను లోపలికి అనుమతించని మహిళా కానిస్టేబుల్
- కానిస్టేబుల్‌కు సీపీ అభినందన, రివార్డు



కల్పనకు రివార్డు అందజేస్తున్న సీపీ డీఎస్ చౌహాన్

లింగోజిగూడ: పదవ తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీల్లో భాగంగా గురువారం ఎల్బీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసేందుకు వచ్చిన రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్‌ను అక్కడి విధులు నిర్వహిస్తున్న ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ మహిళా కానిస్టేబుల్ కల్పన అడ్డుకుంది. సీపీ చేతిలో సెల్ ఫోన్ ఉండడంతో పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లవద్దని సూచించింది. దీంతో కమిషనర్ తన ఫోన్‌ను బయటే ఉంచి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన కానిస్టేబుల్ కల్పనను అభినందించడంతో పాటు రూ.500 రివార్డు అందజేశారు. ఈ విషయం తెలియడంతో పలువురు ఉన్నతాధికారులు ఆమెను అభినందించారు.

**కట్టుదిట్టమైన భద్రత: సీపీ**

10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. ఎల్బీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశామని, కేంద్రాల్లోకి ఇతరులను అనుమతించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్షకు వచ్చే వారిని క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి పంపాలని, సెల్ ఫోన్‌లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గుమిగూడడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, ఏసీపీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సార్.. మీ ఫోనిచ్చి లోపలికెళ్లండి

నాగోలు: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోనుతో ఎవరికీ ప్రవేశం లేదు. కాగా.. గురువారం ఎల్బీనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి పరీక్షల బందోబస్తును పర్యవేక్షించేందుకు వచ్చిన రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ సెల్‌ఫోనుతో లోనికి వెళ్లబోయారు. ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ కల్పన 'సర్.. సెల్‌ఫోను..' అని అడిగింది. అవాక్కయిన సీపీ తన చేతిలోని సెల్‌ఫోనును ఆమెకు ఇచ్చి లోనికి వెళ్లారు. తనిఖీల అనంతరం బయటకు వచ్చిన ఆయన.. సదరు మహిళా కానిస్టేబుల్‌ను అభినందించి రూ.వెయ్యి నజరానా అందించారు. ఆమెకు రివార్డును ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. రాచకొండ కమిషనరేట్ బాస్‌కు కానిస్టేబుల్ నిబంధనలు గుర్తుచేయడం పట్ల హర్షం వ్యక్తమైంది. బందోబస్తు నిబంధనల విషయంలో తనకు నిర్దేశించిన ఆదేశాలను నిక్కచ్చిగా నిర్వహించే ఇలాంటి కానిస్టేబుళ్ల వల్లే తమ శాఖపై గౌరవం పెరుగుతుందని సీపీ పేర్కొనడం గమనార్హం.



మహిళా కానిస్టేబుల్ కల్పనకు రూ.వెయ్యి నజరానా ఇస్తున్న సీపీ డీఎస్ చౌహాన్